# మారుపేర్లతో కాంగి-శక్తి సంస్థల నాయకులు C.P.I. (M.L.) పై జరుపుతున్న దుష్ప్రచారం ఖండించండి!

ఇటీవల కొన్ని పత్రికలలో కొండవాడ విద్యార్థుల పేరుతో సి. పి. ఐ. (యం. ఎల్.) పైన, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం లాంటి విప్లవ ప్రజా సంస్థలపైన అబద్ధపు వార్తలు, దుష్ప్రచారం ప్రచురించబడ్డాయి. "మా పార్టీ గిరిజనులు తమ గ్రామాలలో డిపో సారా దుకాణం పెట్టుకోదలచుకుంటే వారిని ఇళ్లలోకి రానివ్వటంలేదని, అలాగాదలచుకుంటే వారికి రైతుకూలీ సంఘంలో చేరనివ్వటంలేదని, మా పార్టీ సారాయి కాంట్రాక్టర్లతో లాలూచీపడి గ్రామాలలో దుకాణాలు పెట్టించడం జరుగుతున్నదని, లైసెన్సులేని దొంగ సారా దుకాణాలు మా ప్రాంత గ్రామాల్లో పెట్టటానికి మేము సహకరిస్తున్నట్లు పైపెచ్చు ఇదంతా గిరిజనులు విమర్శిస్తున్నట్లు వాటిల్లో ప్రచురించబడింది. ఈ ప్రచారం అంతా కొండవాడ విద్యార్థులుగాని, గిరిజనులుగాని చేస్తున్నది ఎంత మాత్రంగాదు వారి పేరుతో కాంగి నాయకుడు దేశాయ్, శక్తి సంస్థ నాయకుడు రామకృష్ణ మొదలగు వారు పనిగట్టుకుని బుద్ధిపూర్వకంగా మా పార్టీపై చేస్తున్న దుష్ప్రచారం ఇది. ఇదే ప్రచారం ఇటీవల దేవరపల్లి గ్రామంలో పంచాయితీ మీటింగు అంటూ ఒకటి జరిపి దేశాయ్ చేస్తున్నాడు. కాని సారాయి కాంట్రాక్టర్లతోగాని మరే ఇతర ధనిక, వ్యాపార సంస్థలు, అవకాశవాదులతో లాలూచీపడటం మా పార్టీ విధానం ఎంత మాత్రం గాదు; అలా ఎప్పుడూ లాలూచీపడలేదు. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజలను కదిపి, వారిపై జరిగే అన్నిరకాల దోపిడీ, పీడనల నుండి విముక్తి పొందేలా పోరాడుతూ, ప్రజలను చైతన్యవంతులను చేయటమే మా పార్టీ ధ్యేయం. సారాయి సమస్యపై మా పార్టీ విధానం కూడా దానికనుగుణంగానే వుంటుంది మినహా పార్టీ నిర్ణయాలకు ప్రజల ప్రయోజనాలను ఎన్నడూ పణంగా పెట్టలేదు. పైగా దేశాయ్ వర్గ కాంగి, తదితర శక్తి సంస్థలే అన్ని సమస్యలలోవలెనే ఈ సారాయి సమస్యపైనగూడా అవకాశవాద వైఖరిని అవలంబిస్తున్నాయి. ప్రజలకు ఒకరోజు ఒకమాట, మరునటి రోజు మరో మాట చెబుతున్నాయి. వాటి అభివృద్ధి నిరోధక, అవకాశవాద విధానాలను నిత్యం ప్రజలలో బహిర్గతంచేసి ప్రజలను చైతన్యవంతులను చేస్తూవుండటం మూలంగా ఆ సంస్థల నాయకులు మా పార్టీపైన, రైతుకూలీ సంఘం లాంటి ప్రజా సంఘంపైన ఈ దుష్ప్రచారం చేస్తున్నారు. తమ పేరుతో విమర్శిస్తే తమ అసలు స్వభావాన్ని బట్టబయలు చేస్తుందని విద్యార్థుల పేర దానికి పాల్పడ్డారు. అసలు విషయం ఏమిటి?

సారాయి తాగటం అనాదిగా ప్రజలలో పేరుకొనివున్న సాంఘిక దురలవాటు. దీనివల్ల ప్రజా జీవితాలకు, ఆరోగ్యానికి ముఖ్యంగా దోపిడీ, పీడనలనుండి విముక్తికై వారి పోరాటాల సంఘటితకు అది ఎంతో నష్టం కలిగిస్తున్నదని మా పార్టీ అభిప్రాయం. దానిని నిర్మూలించేందుకు దాని నుండి చైతన్యవంతులను చేయటానికి మా పార్టీ ఎల్లవేళలా కృషిచేస్తుంది. దానికై ప్రచారం చేస్తున్నది. అయితే ఈ అలవాటు అనాదిగా పాతుకుపోయి వుండటం వల్ల అంత శీఘ్రంగా సాధ్యపడటంలేదు. కనుకనే విప్లవోద్యమం పెద్ద ఎత్తున జరిగే కాపు సారాను మానుకొని, డిపో సారాయి తాత్కాలికంగా వాడుతూ క్రమంగా ఈ దురలవాటును పూర్తిగా మానుకోవాలని మా పార్టీ ప్రజలకు సలహాయిచ్చింది. దానివల్ల సారాయి అమ్మకందార్లు అడుగుపెట్టకుండా వుండటంవల్ల కొంత తగ్గించవచ్చని పార్టీ అనుకుంటున్నది. అదే సమయంలో మా పార్టీ పనిచేస్తున్న ప్రాంతంలో ప్రజలు తమ గ్రామాభివృద్ధికి నిధులు డిమాండ్ చేసి, సారాయి శిస్తు, కాంట్రాక్టులు వగైరా నిర్ణయించుకొని దుకాణాలు పెట్టుకుంటున్నారు. ఇచ్చిన గ్రామ నిధిని పూర్వం ఏ కొద్దిమందో పెద్దలు అనుభవించినట్లుగాకుండా మొత్తం గ్రామ సమిష్టి అవసరాలకు మాత్రమే సక్రమంగా వుపయోగిస్తున్నారు. దీనివల్ల ప్రస్తుతం గ్రామాలలో అక్కడక్కడా వున్న అవకాశవాదులకు, పెద్ద ఎత్తున కాపుసారా దొంగ వ్యాపారంచేసే వారికి ఆటంకం ఏర్పడింది. ఆ వ్యాపారంచేసే వ్యక్తులు పైన తెలిపిన నాయకుల అనుకూలురు. అసలు వాస్తవం ఇలా వుండగా మేము దొంగ సారా దుకాణాలు పెట్టేవారికి మద్దతునిస్తున్నామనటం హాస్యాస్పదం. సారాయి పాట తీసుకున్నవారికి లైసెన్సు వున్నదా? లేదా? అనేది వారు తేల్చుకోవచ్చు.

అందరూ గమనించవలసిన మరో ముఖ్యమైన అంశం ఏమంటే — మాకు ప్రజలనుండి అందిన సమాచారం ప్రకారం ఈ సంవత్సరం ప్రభుత్వ సారాయిపాట తీసుకున్న వారిలో కాంగికి చెందినవారు, దేశాయి వర్గమైన చింతల అప్పారావు తదితరులు కూడా వున్నారని, తర్వాత వారి మధ్యగల పైరవీలవల్ల తప్పుకున్నారని తెలుస్తున్నది. వీరి అవకాశవాద వైఖరికి ప్రముఖ నిదర్శనమేమంటే — దేశాయి వర్గం సారాపాటలలో వున్నప్పుడు గండిపెగల మా గ్రామ సంఘాల యువకులను కాంగికి చెందిన మాజీ సమితి ప్రెసిడెంట్ కుంద్ల ధామిరెడ్డి జీడిమామిడి మొక్కలు వేసుకున్నందున దబ్బులిసామిని పిలిపించి ఈ సంవత్సరం